హైదరాబాద్ వార్త

కంటోన్మెంట్ డిపో తనిఖీ...మొక్క నాటిన ఎండి సజ్జనార్

మొక్క నాటుతున్న ఆర్టీసి ఎండి సజ్జనార్, ఆర్.ఎం.వెంకన్న

కంటోన్మెంట్, ఆగస్టు 16, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసి మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ మంగళవారం సికింద్రాబాద్ జూబ్లీ బస్టేషన్, కంటోన్మెంట్, పికెట్ డిపోలను తనిఖీ చేశారు. డిపోలలో ఆర్టీసి కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా వెహికిల్ కండిషన్లను మెరుగుపర్చేందుకు మెకానిక్‌లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కంటోన్మెట్ డిపో ప్రాంగణంలో ఆయన ఎండి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా కంటోన్మెంట్ డిపోలో ఉన్న ఎల క్ట్రిక్ పుష్పక్ బస్సులను లో ఫ్లోర్, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీ బస్సులను ఎక్కి వెహికిల్ కండిషన్లు, ప్రయాణికుల సీట్లను పరిశీలించారు. డిపోలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సూపర్‌వైజర్లను, డ్రైవర్ కండక్టర్లను, మెకానిక్‌లను కలిసి వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా కంటోన్మెంట్ డిపో పక్కన ఉన్న 6 ఎకరాల ఖాలీ స్థలాన్ని కలియ తిరిగి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ సి.హెచ్.వెంకన్న, కంటోన్మెంట్ డిపో మేనేజర్ ఎల్..రాంమోహన్, పికెట్ డిపో మేనేజర్ జి.సురేశ్, సురేశ్, అసిస్టెంట్ మేనేజర్ సుఖేందర్ రెడ్డిలతో పాటు ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

పార్కుల సుందరీకరణకు పెద్ద పీట

స్వాతంత్ర్య దినోత్సవ వేళ కిటకిట లాడిన పార్కులు - ఇక గాంధీ పార్కులకూ మంచి రోజులే

హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త : 75వ స్వాతంత్ర్య దినోత్సవ సంరంభం గ్రేటర్ హైదరాబాద్ వాసులకు ఓ మధురానుభూతిగా మిగిలిందా? పార్కులు, సినిమాహాళ్ల వెంట పడడంతో కిటకిట లాడాయా? అంటే ఔననే సమాధానం వస్తోంది. భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ఉచిత ఎంట్రీలు ఇవ్వడంతో జనం తాకిడి పెరిగి కిటకిట లాడాయి. పచ్చదనం పరిఢవిల్లడంతో పిల్లా పాపలు హుషారుగా ఎంజాయ్ చేశారు. పార్కుల సుందరీకరణకు ప్రభుత్వం పెద్ద పీట వేయడంతో పచ్చదనం పరిఢవిల్లింది. పండ్రాగస్టు వేళ రంగు రంగుల పూల చెట్లకు తోడు విద్యుత్ దీపకాంతులూ పార్కులలో జనానికి మంచి ఆహ్లాదాన్ని ఇచ్చాయి. ఇతర పార్కుల అభివృద్ధి కంటే కూడా ఈ సారి రాష్ట్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ పేరుతో ఉన్న పార్కుల అభివృద్ధికి పెద్ద పీట వేసిందని తెలుస్తోంది. 75వ స్వాతంత్ర దినోత్సవ సంరంభం కావడంతో రాజధానిలోని పార్కుల అభివృద్ధిలో భాగంగా గాంధీ పార్కుల పేరుతో పార్కులను మరింత అభివృద్ధి చేయి స్తోంది.

ఉచిత ఎంట్రీతో కిట కిట : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రప్రభుత్వం ఉచిత ఎంట్రీ ఇవ్వడంతో పార్కులన్నీ కిటకిట లాడాయి. ఆగస్టు 15 నాడు ఉదయం నుండి సాయంత్రం వరకు నగరంలో ముఖ్యంగా లుంబినీ పార్కు, సంజీవయ్య పార్కు, ఎన్‌టిఆర్ ఘాట్, లేక్ వ్యూ పార్కు, మలక్‌పేట పార్కు, ప్రియదర్శినీ పార్కు, రాజీవ్ గాంధీ పార్కు, పటేల్ కుంట పార్కు, లంగర్‌హౌజ్ పార్కు, చింతల్‌కుంట పార్కులన్నీ జనంతో కిటకిట లాడాయి. కాలనీల్లో అంతర్గతంగా ఏర్పాటు చేసుకున్న చిన్ని చిన్న పార్కులను కొన్ని చోట్ల బస్తీ వాసులు అభివృద్ధి చేసుకుంటున్నారు. ప్రభుత్వం చేసినా చేయక పోయినా తమ కాలనీలు సుందరంగా ఉండాలని కోరుకుంటున్న జనం చిన్ని పెద్ద బస్తీలలో కూడా పార్కుల తరహాలో పచ్చ దనాన్ని ఏర్పాటు చేయించుకుం టోంది.

ఇక గాంధీ పార్కులకూ మంచి రోజులే ! : జెండా పండుగ వేళ ప్రభుత్వం చేసిన కార్యక్రమాలతో సంబరంగా జరుపుకుంటుండగా అలనాటి మహామహుల పేరిట ఏర్పాటు చేసిన పార్కులను అభివృద్ధి చేస్తోంది. మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ పేరిట హైదరాబాద్‌లో కూకట్‌పల్లి, ప్యారడైజ్ సహా చాలా పార్కులనే ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వాటన్నింటినీ ఆధునీకరిస్తూ సర్వంగ సుందరంగా తీర్చిదిద్దుతోంది. పార్కు ప్రాంగణాల్లో పచ్చదనం వెల్లివిరిసేలా పచ్చిక బయళ్లను ఏర్పాటు చేయిస్తోంది. మహాత్మాగాంధీ విగ్రహాలకు రంగులు వేయించి జాతిపిత పార్కులకు కొత్త వన్నెలను అద్దుతోంది. ఉదా.. సికింద్రాబాద్ ప్యారడైజ్ సమీపంలో ఉన్న గాంధీ పార్కునే తీసుకుంటే ఇక్కడి పార్కును గత నెల కిందట అధునీకరిస్తోంది. పార్కు చుట్టు చక్కని ఫెన్సింగ్‌ను నిర్మించడమే కాకుండా చక్కటి రంగులను అద్దుతోంది. గాంధీ విగ్రహం చుట్టూత పార్కు అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిధులు కేటాయించగా గత నెల రోజుల కిందట ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేశారు. ఆ ఫెన్సింగ్ లోపల సుందరీకరణ కోసం మొక్కలను నాటాలి. అయితే వరుస వర్షాలు రావడంతో పనులు కాస్త నిదానంగా సాగాయి. అయితే స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు రావడం రాష్ట్ర ప్రభుత్వం వజ్రోత్సవ సంబరాల కోసం పక్షం రోజుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడంతోనూ గాంధీ పార్కు పనులు కొంత మేర నెమ్మదించినట్లు సమాచారం. గ్రేటర్‌లో ఇలాంటి పార్కులు చాలా చోట్ల ప్రభుత్వం ఏర్పాటు చేయించింది. అలాంటి పార్కులు ఎన్ని ఉన్నా గాంధీ పార్కుల అభివృద్ధికి మాత్రం ప్రత్యేక చర్యలు తీసుకుం టోంది. అలాగే సైదాబాద్ ధోబిఘాట్ రోడ్‌లోనూ ఒక మహాత్మాగాంధీ పార్కు ఉంది.

సికింద్రబాద్ సెంటర్‌లో

ఉద్వేగభరితంగా సామూహిక 'జనగణమన'

-ఎక్కడికక్కడే స్తంభించిన భాగ్యనగరం

హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త : స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా నగరవ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన ఉద్వేగభరితంగా జరిగింది. ప్రజలంతా ఒకేచోట ఏకమై జనగణమన గీతాన్ని ఆలపించారు. ముప్వన్నెల జెండా రెపరెపలాడుతోంటే ఒకే గొంతుకలో వినిపించిన జాతీయ గీతంలో భాగ్యనగరం మురిసిపోయింది. భాగ్యనగరంలో జాతీయ గీతం జనగణమన మారుమోగింది. మంగళవారం ఉదయం సరిగ్గా 11.30 గంటలకు నిమిషం పాటు నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలతో పాటు ప్రైవేటు సంస్థల వద్ద సామూహికంగా జాతీయ గీతాన్ని ఆలపించారు. దీంతో ఎక్కడికక్కడే నిమిషం పాటు అంతా స్తంభించిపోయింది. అన్ని మెట్రో రైళ్లు కూడా ఎక్కడికక్కడ నిలిపిపోయాయి. బస్సులు, అన్ని వాహనాలు, ప్రజానీకం ఒక్కసారిగా నిలిచిపోయిం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అబిడ్స్‌లో నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మహమూద్‌అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్, ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎంపిలు కేశవరావు, అసదుద్దీన్‌ఒవైసీ పాల్గొన్నారు. ప్రతి ఒక్కరి కళ్లు 75 ఏళ్ల స్వాతంత్ర్యాన్ని గుర్తుచేసు కుంటూ చెమ్మగిల్లాయి. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుల పోరాటాన్ని స్మరిస్తూ ప్రజలంతా జాతీయ గీతాన్ని పాడారు. ఈ కార్యక్ర మం కోసం ట్రాఫిక్ పోలీసులు అన్ని కూడళ్ల వద్ద రెడ్ సిగ్నల్ వచ్చేలా ఏర్పాటు చేశారు. జాతీయ గీతాలాపన ముగిసే వరకు వాహనాలన్ని కూడళ్ల వద్ద నిలిపివేశారు. వాహనదారులతో పాటు ట్రాఫి క్ పోలీసులూ జాతీయ గీతాలాపన ఆలపించారు. సిగ్నళ్ల వద్ద ట్రాఫిక్ నియమాలను చెప్పేందుకు ఏ ర్పాటు చేసిన మైకుల్లోనూ జాతీయ గీతం వినిపిం చారు. నగర ట్రాఫిక్ సంయుక్త సీపీ రంగనాథ్ ఆధ్వర్యంలో నగరవ్యాప్తంగా ప్రశాంతంగా ఈ కా ర్యక్రమం జరిగింది. సామూహిక జాతీయ గీతా లాపన ముగిసిన తర్వాత వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సీగ్నళ్లను నిర్వహించారు.

నల్లకుంటలో

ఫీవర్ ఆసుపత్రి వద్ద

పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయండి : కార్పొరేటర్

సికింద్రాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త : సీతాఫల్‌మండి డివిజన్‌లో జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో జరగాల్సిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని డివిజన్ కార్పొరేటర్ సామలహేమ జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఇతర అధికారులకు విజ్ఞప్తి చేశారు. సర్కిల్ కార్యాలయంలో అధికారులతో సీతాఫల్‌మండి డివిజన్‌లో పెండింగ్ పనుల కోసం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హేమ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని నాలా ల మరమ్మతులు, పూడికతీత, ఇతర అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నా యని తెలిపారు. వాటిని త్వరగా పూర్తిచేయాలని కోరారు. ఈ సమావేశంలో ఈఈ ఆశాల త, డీఈ రఘు ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోని గ్రంథాలయ ఉద్యోగులకు త్వరలో ప్రభుత్వ అవార్డులు

- రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ అయాచితం శ్రీధర్

గ్రంథపాలకులకు పురస్కారాలను అందిస్తున్న రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీదర్, చిత్రంలో తెలంగాణ ప్రజాగ్రంథాలయాల అభివృద్ధి సంఘం కొక్కుల దేవేందర్ తదితరులు

చిక్కడపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త : రాష్ట్రంలోని గ్రంథాలయ ఉద్యోగులకు ప్రభుత్వ అవార్డులను బహుకరించే విధంగా సిఎంతో చర్చిస్తానని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీదర్ అన్నారు. గ్రంథపాలకుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం తెలంగాణ ప్రజాగ్రంథాలయాల అభివృద్ధి సంఘం కొక్కుల దేవేందర్ ఆధ్వర్యంలో ఉత్తమ గ్రంథపాలకుల అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం అశోక్‌నగర్ నగరకేంద్ర గ్రంథాలయంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ అయాచితం శ్రీధర్ హాజరై ఉత్తమ గ్రంథపాలకులకు పురస్కారాలను అందించి గౌరవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గ్రంథాలయాల పట్ల నిర్లక్ష్య దోరణి ఉండేదని, నేడు విద్యార్థులు పోటీపరీక్షల అభ్యర్థుల అవసరాలను గుర్తించిన ప్రజా ప్రతినిధులు తమతమ గ్రామాలను రోడ్డు, బ్రిడ్జిలతో పాటు గ్రంథాలయాల ఏర్పాటు చేయాలని కోరుతుండడం శుభపరిణామం అని అన్నారు. 010 పద్దు కింద గ్రంథాలయాల సిబ్బందికి వేతనాలు చెల్లింపు ఉండాలనే ధీర్ఘకాల డిమాండ్‌ను సిఎం కెసిఆర్, మంత్రులు సానుకూలంగా ఉన్నారని అన్నారు. నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ప్రసన్న రామ్మూర్తి మాట్లాడుతూ ఉద్యోగ పదవీ విరమణ చేసిన తర్వాత కూడా గ్రంథాలయాల అభివృద్ధికి, ఉద్యోగుల సంక్షేమం పట్ల నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు కొక్కుల దేవేందర్ అని అన్నారు. ఇటువంటి వారు సమాజానికి ఎంతో అవసరమని ప్రశంసించారు. ప్రొఫెసర్ అయాచితం వాణి మాట్లాడుతూ వేలమంది విద్యార్థులకు సహాయపడుతూ వారిని జ్ఞానవంతులుగా తయారు చేసే గ్రంథాలయాలలో ఉద్యోగులు కావడం అదృష్టమని అన్నారు. టిఎన్జీఓ నగర అధ్యక్షుడు ముజీబ్ మాట్లాడుతూ ఉత్తమ గ్రంథ పాలకులను గుర్తించి సత్కరించే కార్యక్రమం ప్రభుత్వ నిర్వహణలో జరగాలని, రాబోయే సంవత్సరంలో తన ఖర్చుతో పెద్దఎత్తున నిర్వహిస్తానని ప్రకటించారు. టిజీవో నగర అధ్యక్షుడు ఎం.బి.కృష్ణయాదవ్ మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యోగుల అపరిష్కృత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తెలంగాణ ప్రజాగ్రంథాలయాల అభివృద్ధి సంఘం కొక్కుల దేవేందర్ మాట్లాడుతూ సంఘం లక్ష్యాలు వివరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజ, టిఎన్జీఓ నేతలు ఎస్.అయోద్య, బొల్లం మహేందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా స్టేట్ సెంట్రల్ లైబ్రరీ గ్రేడ్-1 లైబ్రేరియన్ వై.కేసరి హనుమాన్, గ్రేడ్-3 లైబ్రేరియన్ సిహెచ్.గణేష్(ఉమ్మడి మెదక్ జిల్లా), శ్యామ్‌సుం దర్‌రెడ్డి (న ల్లగొండ జిల్లా), జి.సుధీర్‌కుమార్ (నిజామాబాద్), ఎస్.శ్రీనివాస్, ఎం.స్వర్ణల త (హైదరాబాద్), ఎం.నాగవేణి (రంగారెడ్డి జిల్లా)లకు ఉత్తమ గ్రంథపాలకుల అవార్డులను అందించి గౌరవించారు.

సిజేరియన్‌లు ఇంకా తగ్గించాలి...

- ఈఏడాది ప్రైవేట్ ఆసుపత్రుల్లో తగ్గింది 2శాతమే
- మళ్లీ ఫోకస్ పెట్టిన అధికారులు
- అవసరం లేకున్నా ఆపరేషన్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిక
- ఎమర్జెన్సీపరిస్థితుల్లోనే సిజేరియన్ చేయాలని సూచన

హైదరాబాద్, ఆగస్టు 16,ప్రభాతవార్త : నార్మల్ డెలివరీ చేస్తే తల్లీబిడ్డలు క్షేమంగా ఉంటారు. శిశువుకు ఎలాంటి సమస్యల లేకుంటే దాదాపు ఆదేరోజు లేదా మరుసటి రోజున ఇంటికిపంపాల్సి వస్తుంది. అదే ఆపరేషన్ చేస్తేఆస్పత్రిలో ఎక్కువ రోజులు ఉంటారు..డబ్బులు కూడా రెండింతలు వసూలు చేయొచ్చుఅనుకుంటున్నాయో ఏమో ప్రైవేట్ ఆసుపత్రుల్లో విచ్చలవిడిగా సిజేరియన్ డెలివరీలు చేస్తున్నారు. గతంలో ఆసుప త్రికి వెళ్ళిన గర్భిణీకి సిజేరియన్ డెలివరీ చేయాలంటే తల్లికికానీ,శిశువుకుగానీ ప్రాణపాయం ఉన్నప్పుడు మాత్రమే చేసేవారు..కానీ ఇప్పుడు ప్రైవేట్ ఆసుపత్రులు కాసులకు కక్కుర్తి పడి అవసరం లేకపోయినా ఆపరేషన్లు చేస్తున్నారు. డెలివరీపై ఒకవేళ కుటుంభికులు ఆపరేషన్‌పై ప్రశ్నిస్తే లోపల బిడ్డకు ఇబ్బందికరంగా ఉందని తప్పక ఆపరేషన్ చేయాలంటున్నారు. అలాగే కొంతమంది గర్భిణీలు సైతం నొప్పులు భరించలేం ఆపరేషన్ చేయాలని డాక్టర్లను బలవంతపెట్టి ఆపరేషన్ చేయించుకుంటున్నారు. సాధారణ కాన్పులతో పోలిస్తే సిజేరియన్‌కు ఎక్కువ డబ్బులు చెల్లించాలి. అది సాధారణ డెలివరీకంటే 10-30 వేలవరకు అధికంగా ఉంటుంది.కార్పొరేట్ ఆసుపత్రుల్లోనైతే లక్షల్లో ఉంటుంది. దీంతో నొప్పులు రాకముందే ఆపరేషన్ చేయడం, శిశువును వెంటిలేటర్‌లో పెట్టే పరిస్థితులను సృష్టించడం,బిడ్డ అడ్డం తిరిగిందని, ఉమ్మనీరు సరిపడా లేదని, శిశువు ఉమ్మనీరు తాగిందని,రక్తం తక్కువగా ఉందని తదితర కారణాలతో ప్రైవేట్ వైద్యులు సిజేరియన్ చేయడానికి ప్రాముఖ్యత ఇస్తున్నారని ఆరోపణలు ఇటీవల అధికమయ్యాయి.ఇలాంటివాటిపై ప్రభుత్వ పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని లేనిపక్షంలో అటుతల్లిపిల్లలకు ఇబ్బందులు ఎదురుకావడంతోపాటు, సామా న్యులకు ఆర్థికంగానూ ఇబ్బందిగా మారే అవకాశాలునాని వైద్యరంగ నిపుణులు తెలుపుతున్నారు.

తగ్గింది 2శాతమే : రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిజేరియన్‌ల సంఖ్య తగ్గుతున్నా...ప్రైవేట్ ఆసుపత్రుల్లో మాత్రం తేడా కనిపించడం లేదు. ప్రభుత్వ 2021 ఆగస్టులో 47.24 ఉన్న సిజేరియన్ల సగటు ..జూలై 2022 వరకు 45.92గా ఉంది. అలాగే ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆగస్టు 2021లో 80.98శాతం ఉన్న సిజేరియన్ల సగటు ..జూలై 2022వరకు 78.86శా తానికి తగ్గింది. అంటే మొత్తంగా సీజేరియన్ల శాతం తగ్గింది 2శాతమే ..అయితే ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈసంఖ్య ప్రభుత్వ సగటుకు సమానంగా తేవాలని ప్రభుత్వం భావిస్తుంది. పూర్తిస్థాయి మానిటరింగ్‌కు జిల్లా అధికా రులు నోడల్ ఆఫీసర్లు వ్యవహరిస్తుండగా కొత్తగా కలెక్టర్లకు బాధ్యతలు అప్పజెప్పింది.

సిజేరియన్ వల్ల తల్లీబిడ్డకు నష్టం : ప్రస్తుతం ఆసుపత్రుల్లో ఎక్కువగా జరుగుతున్న సిజేరియన్‌ల వల్ల తల్లీబిడ్డలకు ఆరోగ్య నష్టాలు ఎదురయ్యే ప్రమాదాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అపరేషన్లు చేయించుకోవడం వల్ల లాభాల కన్నా నష్టాలు ఎక్కువగా ఉంటున్నాయంటున్నారు. పుట్టిన మొదటిగంటలో తల్లిపాలు తాగితే అవి అమృతంతో సమానం అంటున్నారు. శస్త్ర చికిత్స కారణంగా మొదటిగంటలో తల్లిపాలు తాగే వీలు లేకుండా పోతుందని తెలుపుతున్నారు. అలాగే తల్లులకు రక్తస్రావం ఎక్కువైనా ,ఇరత్రా సమస్యలు తలెత్తినా ప్రాణాపాయంతోపాటు భవిష్యత్‌లో ఇబ్బందులు ఎదర్కొనాల్సి రావచ్చు. గర్భాశయానికి గాట్లు పెట్టి ఉట్టు వేసిన ప్రాంతాల్లో అతుక్కుపోయే అవకాశాలుంటాయని దీంతో అప్పుడప్పుడు తీవ్ర కడుపు నొప్పి సమస్యలు తలెత్తవచ్చు.కొన్ని సందర్భాల్లో గర్భసంచి తొలగించే పరిస్థితి ఏర్పడవచ్చు.

అవసరం లేకున్నా ఆపరేషన్ చేస్తే కఠిన చర్యలు : డాక్టర్ వెంకటి జిల్లా వైద్యాధికారి అవసరం లేకున్నా సిజేరియన్ ద్వారా ప్రసవాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ ఆసుపత్రుల్లో దాదాపుగా 80శాతం వరకు సహజ ప్రసవాలే జరుగుతున్నాయి. కానీ ప్రైవేట్ ఆసుపత్రుల్లో అదేస్థాయిలో సిజేరియన్లు జరగడం విచారకరం. ఇక నుంచి ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరిగే ప్రసవాలపై ఆడిటింగ్ నిర్వహిస్తాం. అనవసరంగా ఆపరేషన్ చేస్తే విచారణ జరిపి సంబంధిత దవాఖానతోపాటు వైద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అవసరమైతే ఆ ఆసుపత్రి లైసెన్స్‌తోపాటు గైనకాలజీ డాక్టర్ రిజిస్ట్రేషన్ సైతం రద్దు చేస్తాం.

భార్యతో గొడవ.. భర్త ఆత్మహత్య

సరూర్‌నగర్, ఆగస్టు 16, ప్రభాతవార్త : భార్యతో తలెత్తిన గొడవ భర్త ఆత్మహత్యకు దారి తీసింది. టికెఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో ట్రెయినింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్‌గా పని చేస్తున్న ఆవుల శివకుమార్ (30) జిల్లెలగూడలోని బాలాజీనగర్‌లో భార్య హారిక, రెండు సంవత్సరాల పాపతో నివసిస్తున్నాడు. అయితే సోమవారం భార్యాభర్తల మధ్య ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో రాత్రి ఎనిమిది గంటల సమయంలో బెడ్రూంలోకి వెళ్ళిన శివకుమార్ సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని బలవర్మరణానికి పాల్పడ్డాడు. ఈ మేరకు సమాచారం అందడంతో పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఇన్స్‌పెక్టర్ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కడుపు నొప్పి భరించలేక మహిళ ఆత్మహత్య

పేట్‌బషీరాబాద్, ఆగష్టు 16, ప్రభాతవార్త : కడుపు నొప్పి భరించలేక మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. తూర్పు గోదావరి జిల్లా రావులపల్లి మండలం మందపల్లి గ్రామానికి చెందిన చుక్క శ్రీను, దేవి(32) బతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చి కుత్బుల్లాపూర్‌లోని సంజీవయ్యనగర్‌లో నివాసం ఉంటున్నారు. భర్త శ్రీను ఆటో డ్రైవర్‌గా పని చేస్తుండగా, దేవి షాపింగ్‌మాల్లో సేల్స్ ఉమెన్‌గా పని చేస్తుంది. రోజూ మాదిరిగానే మంగళవారం కూడా షాపింగ్ మాల్లో పనికి వెళ్ళిన దేవి కడుపు నొప్పి భరించలేక మధ్యాహ్న సమయానికే ఇంటికి తిరిగి వచ్చింది. ఇంటి వద్దనే ఉన్న భర్త శ్రీనుతో కడపు నొప్పి విషయం తెలుపగా మాత్రలు తీసుకొని దేవికి ఇచ్చి వెళ్ళాడు. శ్రీను తమ ఇద్దరి పిల్లలను పాఠశాల నుంచి ఇంటికి తీసుకొని వచ్చి తలుపులు తట్టినా ఎంతకూ తీయకపోవడంతో కంగారుపడి తలుపులు పగులగొట్టి చూడగా భార్య దేవి ఫ్యాన్‌కు ఉరివేసుకొని వేలాడుతూ కనిపించింది.

న్యాయవాదులకు రక్షణ కల్పించాలి

- తెలంగాణ న్యాయవాదుల డిమాండ్

అడ్వకేట్ విజయారెడ్డి హత్యకు నిరసనగా విధుల బహిష్కరణ

ధర్నాచౌక్, ఆగస్ట్ 16, ప్రభాతవార్త : న్యాయవాదులకు రక్షణ కల్పించాలని, న్యాయవాదుల రక్షణకై ప్రత్యేక చట్టం అమలు చేయాలని తెలంగాణ న్యాయవాద జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. నల్గొండ బార్ అసోసియేషన్ న్యాయవాది విజయ్‌రెడ్డి హత్యను నిరసిస్తూ మంగళవారం తెలంగాణ న్యాయవాదులు విధులను బహిష్కరించి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో న్యాయవాదులపై దాడులు, హత్యలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి, న్యాయవాదుల రక్షణకై చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు జి.సుధాకర్‌రెడ్డి, అనంతసేనారెడ్డి, ఎం.భార్గవ్, దేవరాజ్‌గౌడ్, సాయిరెడ్డి, సుధారాణి, పి.అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం 75 సంవత్సరాల స్వతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సీఎం కేసీఆర్ ఇచ్చిన పిలుపులో భాగంగా ఉదయం 11.30 నిమిషాలకు న్యాయవాదులు జాతీయ గీతాన్ని ఆలపించారు.

నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

కాంగ్రెస్‌లో రెడ్లకు ఒకన్యాయం దళిత బహుజనులకు ఇంకో న్యాయమా ?

- అద్దంకి దయాకర్‌పై అహంకారపూరిత మాటలు మాట్లాడితే ఊరుకోం

- కోమటిరెడ్డి, వెంకట్‌రెడ్డికి ఎస్సీ, ఎస్టీ, బిసి సంఘాల హెచ్చరిక

సమావేశంలో మాట్లాడుతున్న మాలమహానడు అధ్యక్షులు పిల్లి సుధాకర్, బైరి రమేష్ తదితరులు

హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభావతార్త : ఇటీవల చండూరు సభలో అద్దంకి దయాకర్ మాట్లాడిన మాటలకు క్షమాపణలు చెప్పినప్పటికీ దళితుడనే అక్కసుతో చెంపలు వాయించాలే..శాశ్వతంగా బహిష్కరించాలని భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అద్దంకిపై అవా క్కులు చెవాక్కులు పేలితే ఊ రుకోమని తగిన బుద్ధిచెప్తామని పలువురు, ఎస్సీ, ఎస్టీ, బిసి సంఘాల నేతలు హెచ్చరించా రు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మాల మహానాడు జాతీయ ప్రధాన కార్య దర్శి బైరి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్‌తోపాటు వివిధ సంఘాల నేతలు హాజరై ప్రసం గించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీలో ఉన్నది ఉన్నట్లు మాట్లాడితే ప దే పదే అద్దంకి దయాకర్‌కు నోటీసులు ఇస్తున్నారని కోమటిరెడ్డి సోదరులతోపాటు, జగ్గారెడ్డి లాంటి గతంతో ఎన్ని ఆరోపణలు చేసినా ఎందుకు నోటీసులు ఇవ్వలేదని కాంగ్రేస్‌లో రెడ్డిలకు ఒకన్యా యం, దళితబహుజనులకు ఒకన్యాయమా అని ప్రశ్నించారు. రెడ్లు రెడ్లు తిట్టుకున్నా నోటీసులు ఇవ్వరు.. రెండ్లు ఇతర కులాలను తిట్టినా కొట్టినా అవమానించనా నోటీసులు ఇవ్వరు ..అదే దళితబ హుజన ప్రశ్నించినా ప్రజల ఆక్షాంక్షకు అనుగుణంగా మాట్లాడినా గంటలోనే షోకాజు నోటీసులు ఇవ్వడమేంటని..అసలు కాంగ్రేస్ క్రమశిక్షణ కమిటీ చర్యలు రెడ్లకు వర్తించవా అని ప్రశ్నించారు. ఉద్యమకారులుగా కాంగ్రేస్ పార్టీలో చేరి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ పట్ల కృతజ్ఞతభావం తో పనిచేస్తుంటే పొమ్మనలేకప పొగపెట్టినట్లు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రేస్ పెద్దలు తమవైఖరి మార్చుకోకపోతే త్వరలో గాంధీభవన్‌ముట్టడిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర బిసివిద్యార్థి సంఘం అధ్యక్షులు బొల్లెపల్లి స్వామిగౌడ్, మాలమహానాడు జాతీయ కార్యదర్శి తుప్పుడు శివ, ఉపాధ్యక్షులు పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు సహాయ సహకారాలందిస్తాం : ఎమ్మెల్యే

జగద్గిరిగుట్ట, ఆగష్టు 16, ప్రభాతవార్త : నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే కెపి వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సుమిత్రనగర్‌లో నూతనంగా రూ.1.80లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మంగళవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీ కెమెరాలు నేరాల నియంత్రణను అరికట్టడమే కాకుండా నేరస్తులను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు కాలనీవాసులు ముందుకు రావడం సంతోషకరమన్నారు. డ్రైనేజీ పనులు ముగిసిన వీధులలో నూతన రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అంతేకాకుండా అదనపు సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరమందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు ఏర్వ శంకరయ్య, కాలనీ ప్రెసిడెంట్ అశోక్, ఓంకార్ రెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, రహీం, అల్లావుద్దీన్, కాలనీవాసులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో కెపి వివేకానంద్

మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్టుబోర్డు చైర్మన్‌గా తోట రఘునాథరావు

హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త : మూన్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్టుబోర్డు చైర్మన్‌గా తోట రఘునాథరావు మంగళవారం కాచిగూడ లోని ట్రస్టుబోర్డు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. మెజార్టీ ట్రస్టుబోర్డు సభ్యులు గంప చంద్రమోహన్, పొన్నాల విష్ణువర్ధన్, జోల్లి సిద్ధయ్య, సుంకరి బాలకిషన్ రావులు ట్రస్ట్‌బోర్డు చైర్మన్‌గా తోట రఘునాథరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా రఘునాథరావు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పటిం చిన ట్రస్టుబోర్డు సభ్యులకు, మున్నూరుకాపు కుల స్తులందరికీ రుణపడి ఉంటానని, వారి నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా మున్నూరుకాపుల సంక్షేమం, అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. త్వరలో 8కోట్లతో రెండు సెల్లార్లు, నాలుగు అంతస్తుల్లో మ్యారేజ్ హాల్ నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతమున్న మడిగెలను పూర్తిస్థాయిలో రెనివేషన్ చేసి ట్ర స్టు ఆదాయాన్ని మరింత పెంచనున్నట్లు తెలిపారు. అందరి సహాయ సహకారాలతో అనుకున్న లక్ష్యా న్ని పూర్తిచేసి ఆదర్శంగా తీర్చిదిద్దనున్నట్లు పేర్కొన్నారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్టుబోర్డు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తోట రఘునాథరావు

సిసిరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

యూసుఫ్‌గూడ, ఆగష్టు 16, ప్రభాతవార్త : ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఎపుడు ముందుంటుందని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం జ్యోతినగర్‌లో, రాణా ప్రతాప్‌నగర్, దిల్‌సుఖ్ నగర్, తులసీ నగర్ బస్తీలలో రూ. 2.15కోట్ల రూపాయలతో స్థానిక కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్‌తో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బస్తీల కాలనీలలో ఎప్పటికపుడు ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా పాదయాత్రలు నిర్వహించి సమస్యలను స్వయంగా తెలుసుకుని అవసరమయ్యే విధంగా నిదులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే కోట్లాదిరూపా యలతో అభివృద్ధిపనులు చేపట్టడంజరిగిందని సమస్యలు లేని డివిజన్‌లుగా తీర్చి దిద్దడం జరుగుతుం దని పేర్కొన్నారు. జ్యోతినగర్‌లో స్థానికంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, స్థానిక సంక్షేమసంఘం నాయకులు ఎమ్మెల్యేని కోరారు. తొందరలోనే సమస్యను పరిష్క రిస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం మైనార్టీసెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్, డిఈ ఆనంద్, ఏయిరంజిత్, డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, ప్రదాన కార్యదర్శి పిల్లితిరుపతి, కోఆర్డినేటర్ వీరారెడ్డి, కొండల్‌రెడ్డి, యూసుఫ్‌నగర్ అధ్యక్షులు మహ్మద్‌ఆలీ, నాగరాజు జ్యోతినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ధనరాజ్, చైర్మన్ సాంబయ్య, ప్రదానకార్యదర్శి మల్లేషం, ఉపాధ్యక్షులు శ్రీనువాస్, కోశాదికారి శశిభూషన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓంప్రకాష్, జాయింట్ సెక్రటరీస్ శంకర్, శ్రీనివాస్, రత్నమాచార్య, రవిశేఖర్, ప్రసాద్, శివప్రసాద్, పరమేశ్వరశాస్త్రి, చలపతిరావు, శంకరం, పాల్గొన్నారు.

పనులకు శంకుస్థాపన చేస్తున్న మాదవరంకృష్ణారావు

హక్కుల సాధన కోసం కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలి

సైఫాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త : హక్కుల సాధన కోసం భవన నిర్మాణ కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని ఎఐసిబిసిడబ్ల్యూ జాతీయ ఉపాధ్యక్షుడు ఉజ్జిని రత్నాకర్‌రావు, తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్‌కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. పోరాటాలు చేయకపోతే ప్రభుత్వాలు దిగిరావని హెచ్చరించారు. ఎఐబిసి డబ్ల్యూ జాతీయ సమితి ఇచ్చిన పిలుపు మేరకు దేశ వ్యాప్త ఆందోళనలలో భాగంగా మంగళవారం కార్మిక భవన్ ఎదుట కార్మికులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కార్మిక శాఖాధికారులను కలిసి వినతి పత్రాన్ని అందజేసిన తరువాత వారు మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, కార్మికులకు కేటాయించిన నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని, కార్మిక సంక్షేమ బోర్డులో రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న క్లైమ్‌లు వెంటనే విడుదల చేయాలని కోరారు. అకాశాన్నంటే అందమైన భవనాలు నిర్మిస్తున్న భవన నిర్మాణ కార్మికులకు రావలిసిన నిధులను జమ చేయడం లేదని ఆరోపించారు. కార్మికులకు బడ్జెట్‌లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగినన్ని నిధులు కేటాయించాలని, పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి బి.చంద్రయ్య, నాయకులు పరమేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక శాఖ భవన్ ఎదుట నిరసస ప్రదర్శన చేస్తున్న కార్మిక నేతలు

సామూహిక జాతీయగీతాలాపన

ర్యాలీ నిర్వహిస్తున్న ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు

బెలూన్లను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద్

గీతాలాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే సాయన్న

జెండా ఆవిష్కరిస్తున్న రీజినల్ జాయింట్ డైరెక్టర్ విజయలక్ష్మి

గీతాలాపన చేస్తున్న పోలీసులు, లక్ష్మీబాల్‌రెడ్డి

జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న నాచారం పోలీసులు

కంటోన్మెంట్, ఆగస్టు 16, ప్రభాతవార్త : స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ముఖ్య మంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం మారేడ్‌పల్లిలోని వివిధ ప్రభుత్వ,ప్రైవేట్ జూనియర్ కళాశాలల విద్యార్థులు, వివిధ ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న ఆశా వర్కర్లు బారీ ర్యాలీ నిర్వహించారు. మారేడ్‌పల్లిలోని ఆగ్రా స్వీట్ హౌజ్ నుంచి ఓంశాంతి హోటల్, బూసరెడ్డిగూడ, మారేడ్‌పల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, గీతా నర్సింగ్ హోం, ఎస్.బి.బ్యాంక్ మీదుగా నిర్వహించారు. అనంతరం సామూహిక జాతీయ గీతాన్ని అలకించారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ ఎల్.శర్వీన్, టిఆర్ఎస్ నాయకులు పెంట శ్రీహరి, గదరాజు చందు పాల్గొన్నారు. **పేట్‌బషీరాబాద్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుచిత్ర చౌరస్తాలో పేట్‌బషీరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సామూహిక జనగణమన గీతాలాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమానికి గాయకుడు శ్రీరామచంద్ర హజరై దేశభక్తి గీతాలు ఆలపించి స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ సీందీప్, ఏసీపీ రామలింగరాజు, ఎస్.హెచ్.ఓ ప్రశాంత్, ఎస్సై వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. **నిజాంపేట్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డివిద్యార్థులతో కలిసి జనగణమన గీతాలాపన చేశారు. సామూహిక జనగణమన గీతాలాపన కార్యక్రమం బాచుపల్లి పోలీసులఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ గీతాలాపనలో కమిషనర్ వంశీకృష్ణ, ఎస్ఐ సైదులు, కార్పొరేటర్లు, ఎన్ఎంసీ అధికారులు, బాచుపల్లి పోలీసులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు బారీ ఎత్తున నిర్వహించడం అభినందనీయమని టీ.ఎస్. ఆర్టీసి మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ తెలిపారు. సికింద్రాబాద్ జూబ్లీ బస్టేషన్‌లో నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ ఆర్టీసి సంస్థ అభివృద్ధికి డ్రైవర్,కండక్టర్లు చాలా కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ ఎస్.హెచ్.వెంకన్న, పర్సనల్ మేనేజర్ యుగంధర్, ఆర్టీసి అధికారులు జానీ రెడ్డి, సురేశ్, ఎల్.రామోహన్ పాల్గొన్నారు.

వివేకానందనగర్‌కాలనీ : భారతీయులైనందుకు ప్రతీ ఒక్కరూ గర్వపడాలని దేశభక్తి కలిగి ఉండాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ కార్పోరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పేర్కొన్నారు. సామూహిక జాతీయ గాతాలాపనలో భాగంగా మంగళవారం 11:30ని మిషాలకు వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ సర్కిల్ వద్ద జరిగిన సామూహిక జాతీయ గీతాలాపనలో కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ డిఐఎస్ ఆంజనేయులు, ఎస్ఐటి శంకర్, విద్యార్థులతో కలిసి కార్పోరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, జగదీష్‌గౌడ్, మురళి, మల్లయ్య, కిరణ్‌గౌడ్, వెంకట్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్, చెన్నై షాపింగ్‌మాల్ సిబ్బంది, కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లి : కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న ఆధ్వర్యంలో నిర్వహించిన గీతాలాపన కార్యక్రమానికి టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పోలీసు అధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గీతాలాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, జిహెచ్ఎంసి మాజీ కో-అప్షన్ సభ్యుడు నర్సింహ్మా ముదిరాజ్, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, నళిని కిరణ్, టిఆర్ఎస్ నాయకులు నివేదిత, నాగినేని సరిత, ముప్పిడి మధుకర్, తేజ్‌పాల్ పాల్గొన్నారు.

గోషామహల్ : గోషామహల్ నియోజకవర్గంలోని అబిడ్స్ చౌరస్తాలో సామూహిక జాతీయ గీతాలాపన సందర్భంగా మంగళవారం సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని ప్యాట్నీ సిగ్నల్ వద్ద సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం టీఆర్ఎస్ ఇంచార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, మాజీ కార్పోరేటర్లు అత్తెల్లి అరుణా శ్రీనివాస్‌గౌడ్, ఆకుల రూపా, కిరణ్మయి, మహంకాళీ ఏసీపీ రమేష్, ఇన్స్‌పెక్టర్లు కావేటి శ్రీనివాసులు, నాగేశ్వరరావు, డిసి ముకుందరెడ్డి, ఏఎంఓహెచ్ ప్రవీణ్, విధ్యార్థులు, పోలీసు, జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

తార్నాక : స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా నాచారం పోలీసుల అధ్వర్యంలో హబ్సిగూడ చౌరస్తాలో ప్రభూత్వ ఆదేశాల మేరకు పెద్ద సంఖ్యలో పోలీసులు, విధ్యార్థులు 11.30కి సామూహిక జాతీయ గీతాలాపన జణగణమణ పాడారు. విద్యార్థులు, ప్రజలు, సిబ్బంది అత్యధిక సంఖ్యలో పాల్గొని దేశ భక్తిని, దేశ సమగ్రతను,దేశ ఐక్యతను చాటారని నాచారం ఇన్స్‌పెక్టర్ కిరన్‌కుమార్ పేర్కొన్నారు.

గీతాలాపన చేస్తున్న మేయర్, ఉపాధ్యాయులు

గీతాలాపనలో పాల్గొన్న ఆర్టీసి ఎండి సజ్జనార్

గీతాలాపనలో పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి

గీతాలపనలో పాల్గొన్న నందకిషోర్‌వ్యాస్(బిలాల్), పూజావ్యాస్(బిలాల్)

గీతాలాపనచేస్తున్న పోలీసులు, అధికారులు

జాతీయ గీతాలాపనలో పాల్గొన్న తలసాని సాయి

పాన కార్యక్రమానికి టిఆర్ఎస్ నాయకులు, అధిత్య చారిట్రబుల్‌ట్రస్ట్ చైర్మన్ నందకిషోర్‌వ్యాస్ (బిలాల్) పూజావ్యాస్(బిలాల్)లతోపాటు టిఆర్ఎస్ మహిళ నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ర్యాలీగాబయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు అనిత,ఎస్.ధన్‌రాజ్, ఆనంద్‌సింగ్, శంకర్, శైలేందర్, పప్పు వందలాదిమంది పాల్గొన్నారు.

జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో : జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఉన్నతాధికారులు సాయిపూర్ణచందర్, సులోచన, శ్రీనివాస్, తెలంగాణ విద్యాశాఖ టిఎన్‌జిఓ హైదరబాద్ జిల్లా అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం.భాస్కర్,అసోసియేట్ అధ్యక్షులు వి.డేవిడ్,కోశాధికారి ప్రేమ్‌కుమార్, ముక్తార్, సరళదేవి, ప్రవీణ్, సూర్యప్రకాష్, శ్రీకాంత్, రాజేందర్, పాతిమా, అల్తాప్, విలియమ్స్, అహ్మద్, జాకీర్‌కౌసర్, కిరణ్, ఎ.రాకేష్, దేవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంజీవరెడ్డి నగర్ : మైత్రివనం చౌరస్తా వద్ద సామూహిక జాతీయ గీతాలాపనలో వేల సంఖ్యలో యువత, విద్యార్థిని, విద్యార్థులు, స్థానికులు, పోలీసు అధికారులు, వాహనదారులు వాహనాలు సిగ్నల్ వద్ద నిలుపుకుని అధిక సంఖ్యలో పాల్గొని మంగళవారం సామూహిక జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమానికి ఐపిఎస్ స్నేహ మెహర ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్‌నగర్ ఇన్స్‌పెక్టర్ సైదులు, డిఐ రాంప్రసాద్‌రావు, సబ్‌ఇన్స్‌పెక్టర్ ఆంజేయులు, బాల్‌రాజు, శ్రీకాంత్‌గౌడ్, శ్రావణ్‌కుమార్, సందీప్, ప్రదీప్, గిరిధర్ పాల్గొన్నారు.

బల్కంపేట : బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం నందు మంగళవారం ఘనంగా భారత స్వతంత్ర వజ్రోత్సవాలు సహాయ కమీషనర్, కార్యానిర్వహణాధికారిణి ఎస్.అన్నపూర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా అమ్మవారికి లక్ష పుష్పాలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా భారత స్వతంత్ర వజ్రోత్సవాలను పురష్కరించుకుని భారతావని స్వాతంత్రము కొరకు పోరుసల్పిన మహనీయులను స్మరిస్తూ, భారత దేశ జాతీయ గీతాలాపన ఆలపించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఫౌండర్ ట్రస్టీ కె.సాయిబాబా గౌడ్, వేద పండితులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సనత్‌నగర్ జిహెచ్ఎంసి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పోలీస్‌శాఖ వారి ఆధ్వర్యంలో సనత్‌నగర్ జిహెచ్ఎంసి మైదానంలో మంగళవారం వివిధ పాఠశాల విద్యార్థుల సమక్షంలో సామూహిక జాతీయగీతం ఆలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తును తీర్చి దిద్దడంలో విద్యార్థుల పాత్ర ఎనలేనిదని గుర్తు చేశారు. ప్రతీ ఒక్కరూ దేశభక్తి అలవర్చుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సామూహిక జాతీయ గీతం ఆలాపన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్‌రెడ్డి, సనత్‌నగర్ ఇన్స్‌పెక్టర్ ముత్తుయాదవ్, టిఆర్ఎస్ కార్యకర్తలు, యువకులు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట : భారత స్వాతంత్ర్య వజ్రోత్సతవాలలో భాగంగా నాచారం పోలీసుల అధ్వర్యంలో హబ్సిగూడ చౌరస్తాలో ప్రభూత్వ ఆదేశాల మేరకు పెద్ద సంఖ్యలో పోలీసులు, విధ్యార్థులు 11.30కి సామూహిక జాతీయ గీతాలాపన జణగణమణ పాడారు. విద్యార్థులు, ప్రజలు, సిబ్బంది అత్యధిక సంఖ్యలో పాల్గొని దేశ భక్తిని, దేశ సమగ్రతను,దేశ ఐక్యతను చాటారని నాచారం ఇన్స్‌పెక్టర్ కిరన్‌కుమార్ పేర్కొన్నారు.

శ్రీ తుల్జా భవాని గొందళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షనిగా ఏకనాథ్ నియామకం

వివేకానందనగర్‌కాలనీ, ఆగస్టు 16, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలోని నల్ల పోచమ్మ దేవాలయంలో మంగళవారం శ్రీ తుల్జా భవాని గొందళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఏక్‌నాథ్ దున్గే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఏక్‌నాథ్ మాట్లాడుతూ సంఘం యొక్క అబివృద్ధికి తనవంతుగా సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని, రాష్ట్రంలో ఉన్న గొందళి సమాజ్ ప్రజానికానికి ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసి సకాలంలో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు రామలింగరావు గోడ్కే, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సందీప్ ఉగ్డే, అనిల్ గరుడమనే, దత్తాత్రేయ పంచంగే, తిలక్ దున్గే, సలహాదారులు తానాజీ ఆరవు కాలే, సంతురామ్ దున్గే, గురునాథు దున్గే, రాజారమ్ గరుడమానే, సంఘం

జాతీయ గీతాలాపన

గోషామహల్ : జాతీయ గీతాలాపన కార్యక్రమంలో భాగంగా నాంపల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్‌జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్‌ప్రదీప్ కుమార్ అగర్వాల్, అశ్విన్ కుమార్, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

గీతాలాపనలో పాల్గొన్న సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్

బండి సంజయ్‌పై దాడి అమానుషం

సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిజేపి నాయకులు

నిజాంపేట్, ఆగష్టు 16, ప్రభాతవార్త : బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై దేవరుప్పులలో టీఆర్ఎస్ నాయకులు దాడి చేయడాన్ని ఖండిస్తూ మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్‌లో బిజేపి రాష్ట్ర మైనార్టీ మోర్చా మహిళా నాయకురాలు అమలేశ్వరి ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపి నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలవుతుందనే భయం పట్టుకున్న అధికార పార్టీ నేతలు దాడులకు పాల్పడుతుందన్నారు. తెలంగాణ ప్రజలకు సీఎం కేసీఆర్‌పై నమ్మకం పోయిందని, రాబోయే ఎన్నికల్లో బీజేపి అధికారం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గొల్ల కృష్ణ, రంపం కాశి, అరుణ్‌రావు, సత్యనారాయణ, నవ్య, మంజుల, మదన్‌గౌడ్, కుమార్‌గౌడ్, అశోక్‌నాయక్, రవియాదవ్, మాధవరావు, బాబన్న, రాజు, లడ్డుగౌడ్, తదిత

వైభవంగా సాగిన సామూహిక జాతీయ గీతాలాపన

నార్సింగి, ఆగస్టు 16, ప్రభాతవార్త : గండిపేట్ మండల పరిధిలో మంగళవారం సామూహిక జతీయ గీతాలాపన కార్యక్రమం వైభవంగా సాగింది. మణికొండ, పుప్పాలగూడ, నార్సింగి, కోకాపేట్, మంచిరేవుల, గండిపేట్, ఖానాపూర్, వట్టినాగులపల్లి, హైదర్షాకోట్, బండ్లగూడ, కిస్మత్‌పూర్, హిమాయత్ సాగర్ తదితర ప్రాంతాలలో వేలాది మంది ప్రజలు ఒకే ప్రాంతంలో నిలబడి "సామూహిక జాతీయ గీతాలాపన" చేశారు. వేలాది జాతీయ జెండాల రెపరెపల నడుమ విద్యార్థులు, అధ్యాపకులు, కార్మికులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు ఇలా అందరూ ఈ వేడుకల్లో పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్నారు. ఏ చౌరస్తా, కూడలి చూసినా జాతీయ గీతాలాపన చేస్తున్న ప్రజలే కనిపించారు. ఎటు చూసినా, ఏ ఇంటిపై చూసినా మువ్వన్నెల జెండాలు రెపరెపలే కనిపించాయి. స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలలో భాగంగా సాగిన ఈ ఉత్సవాలు భావి భారత పౌరులలో సరికొత్త ఆలోచనను రేకెత్తిస్తున్నాయి. చిన్నారులంతా మనదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చేందుకు ఇంత మంది ప్రాణత్యాగాలు చేశారా? ఇతరుల పాలనలో ఉంటే ఇంత బానిసత్వంగా బతుకాలా? అంటూ గురువులను, తల్లిదండ్రులను అడిగి స్వాతంత్ర్యం గురించి తెలుసుకుంటున్నారు. ఇప్పటి వరకు జెండా పండుగ అంటే మిఠాయిలు పంచుతారు, జెండాలు ఎగురవేస్తారు అని అనుకునే వాళ్లమని, ఈ వేడుక వెనుకాల ఇంత మంది దేశభక్తుల త్యాగం ఉందని తెలియదని చిన్నారులు పేర్కొంటున్నారు. మొత్తంమ్మీద ఒకే సమయానికి సామూహికంగా చేసిన జాతీయ గీతాలాపన వేడుక కన్నుల పండువగా జరిగింది. ఈ వేడుకల్లో మణికొండ చైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, కమీషర్ ఫల్గుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నార్సింగిలో చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి, వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్లు శివారెడ్డి, ఉషారాణి, పత్తి శ్రీకాంత్, అరుణజ్యోతి, విజిత ప్రశాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. నార్సింగి పోలీసు ఇన్‌స్పెక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో అవతార్ వెంచర్‌లో వేలాది మందితో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం జరిగింది. బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డి, కార్పోరేటర్లు సామూహిక జాతీయ గీతాలాపనలో పాల్గొన్నారు.

జాతీయ గీతాలాపన చేస్తున్న ప్రజా ప్రతినిధులు

తార్నాక : స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా ఈస్ట్‌జోన్ పోలీసుల అధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్ద సంఖ్యలో పోలీసులు, విద్యార్థులు 11.30కి సామూహిక జాతీయ గీతాలాపన జణగణమణ పాడారు. విద్యార్థులు, ప్రజలు, ఓ.యూ సిబ్బంది అత్యధిక సంఖ్యలో పాల్గొని దేశ భక్తిని, దేశ సమగ్రతను,దేశ ఐక్యతను చాటారని ఈస్ట్‌జోన్ డీసీపీ చక్రవర్తి గున్నె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్‌జోన్ పరిధిలోని పోలీస్ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న ఈస్ట్‌జోన్ పోలీసులు

అడ్డగుట్ట : 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్, తుకారాంగేట్ ఇన్‌స్పెక్టర్ ఆర్.ఎల్లప్పల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, పోలీసులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తివర్ణ పతాకాన్ని చేతబూని ప్రదర్శనలో పాల్గొనడంతో అడ్డగుట్ట ప్రాంతమంతా తివర్ణ పతాకాలతో రెపరెపలాడింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, జిహెచ్ఎంసి ప్రాజెక్ట్ అధికారి శ్రీనాథ్, టిఆర్ఎస్ నాయకులు నక్క మధు, వసంత,పెండెం మనోహర్, వై.సత్తయ్య గౌడ్, పి.శ్రీనివాస్ గౌడ్, పొన్నాల రాజు, నర్సింగ్ రావ్, నక్క మధు, అమర్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ : స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా అవంతి విద్యాసంస్థ విద్యార్థులు జనగణమన గీతాన్ని ఆలపించారు. మువ్వన్నెల జెండా రెపరెపలాడుతోంటే ఒకే గొంతుకలో వినిపించిన జాతీయ గీతంలో కళాశాల ప్రాంగణం మురిసిపోయింది. ఈ వేడుకల్లో అవంతి డిగ్రీ కళాశాల ఎన్‌సిసి విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధుడు మేడా రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల హెచ్ఆర్ డైరెక్టర్ డాక్టర్ జయప్రద, కళాశాల డైరెక్టర్ డాక్టర్ వెంకట్‌రావు, సెక్రటరీ ఎన్.సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

వజ్రోత్సవాల వేడుకల్లో పాల్గొన్న అవంతి విద్యాసంస్థ విద్యార్థులు

హైదరాబాద్ : స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా తిలక్‌నగర్ ఫార్చున్ హై స్కూల్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్న ఈ ర్యాలీని ఉద్దేశించి ఫార్చున్ హై స్కూల్ డైరెక్టర్ వైభవి, ప్రిన్సిపాల్ మాధురిలు మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ సారి 75 సంవత్సరాల స్వతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలను నిర్వహించిందన్నారు. తమ పాఠశాల తరఫున కూడా వజ్రోత్సవ సంరంభంను పురస్కరించుకుని ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బిసి గురుకుల్లో అదనపు సెక్షన్‌లు ప్రారంభించాలి: నీల వెంకటేష్ డిమాండ్

సైఫాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త : బిసి గురుకుల పాఠశాలలో 5, 6, 7, 8వ తరగతుల్లో అదనపు సెక్షన్‌లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది యువజనులు మంగళవారం తెలుగు సంక్షేమ భవన్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా తెలంగాణ బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేష్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రస్తుతం 33 బిసి గురుకుల పాఠశాలలను, 15 గురుకుల డిగ్రీ కళాశాలలు ప్రారంబించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కాగా ప్రస్తుత బిసి గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు లక్షల దరఖాస్తులు వచ్చాయని ప్రభుత్వం మాత్రం వేలాది సీట్లు మాత్రమే కేటాయించిందని, దీంతో లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆనేక ఇబ్బందులకు గురవుతున్నారని, కార్యాలయాల చుట్టు విద్యార్థులు తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తక్షణమే తరగతుల్లో అదనపు సెక్షన్‌లు ప్రారంభించాలని, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని విద్యార్థి, యువజన సంఘాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

తెలుగు సంక్షేమ భవన్ ముట్టడిలో మాట్లాడుతున్న నీల వెంకటేష్

ఓ.యూ ప్రొ. రోజా రాణిపై సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని వైస్ విసిని కోరిన ఎమ్మార్పీఎస్

తార్నాక, ఆగస్టు 16, ప్రభాతవార్త : ఓ.యూలో విధులు నిర్వహించే ప్రొ. రోజా రాణి పట్ల తీసుకున్న సస్పెన్షన్‌ను తొలగించి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ, జాతీయ అధ్యక్షుడు మేడిపాయ్య మంగళవారం ఓ.యూ వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. రోజా రాణిని విధుల్లోకి తీసుకోని పక్షంలో ఎంఎస్ఎఫ్ టిఎస్ ఆద్వర్యంలో విసి ఆఫీసును ముట్టడిస్తామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ, మేడిపాపయ్య మాదిగ హెచ్చరించారు. దళిత ప్రొఫెసర్ల పై వివక్షను వీడాలని వారు కోరారు. చిన్న, చిన్న తప్పులను సాకుగా చూపిస్తూ దళిత ప్రొ.రోజారాణిని సస్పెండ్ చేయడమేమిటని వారు ప్రశ్నించారు. ఎన్నో ఆరోపణలు ఎదుర్కొన్న వారిపై ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా ఆమెపై తీసుకున్న సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. విసి స్పందించకపోతే మాదిగ స్టూడెంట్ ఫెడరేషనస్ ఆద్వర్యంలో ఓ.యూ పరిపాలన భవనాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరు వెంకట్, వర్కింగ్ ప్రసిడెంట్ పరిగడ్డి చందు, జీవన్, ధర్మారపు శ్రీకాంత్, ఎల్.నాగరాజు, మొగిలి పాక కిరణ్, కానుగంటి సురేష్, వెంపటి శ్రీకాంత్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

దేశభక్తిని చాటుకునే ఏఅవకాశాన్ని వదులుకోవద్దు
సినీనటులు ఆది సాయికుమార్, పాయల్ రాజ్‌పుత్

హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త : దేశభక్తిని చాటుకునే ఏఒక్క చిన్నఅవకాశాన్ని కూడా ఏఒక్కరు వదులుకోవద్దని తీన్‌మార్‌ఖాన్ సినిమా హీరో ఆది సాయికుమార్, హీరోయిన్ పాయల్‌రాజ్‌పుత్ అన్నారు. మంగళవారం కొండాపూర్ శరత్‌సిటీ మాల్‌లో రెడ్‌ఎఫ్ఎం నిర్వాహకులు పక్కాలోకల్ పేరుతో ఇండిపెండెంట్ సంగీత కళాకారులతో నిర్వహించిన కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై సందడి చేశారు. ఈసందర్భంగా ఇండిపెండెంట్ సంగీతంలో ట్రెండింగ్ గాయకులైన ప్రవీణ్‌కుమార్, ఆదితిరామరాజు, మనోజ్‌కుమార్, రౌద్ర, చౌరస్తా బ్రాండ్ బృందం పాల్గొని తమ పాటలతో ఉర్రూతలూగించారు. వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా దేశభక్తినిచాటే పాటలు కూడా ఆలపించారు. ఈ సందర్భంగా ఇండిపెండెంట్ సంగీత కళాకారులను సినీహీరో ఆదిసాయి కుమార్ సత్కరించారు.

బండి సంజయ్ యాత్రపై దాడి ప్రజాస్వామ్యానికే కళంకం
తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ

హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి, మున్నూ రుకాపు ముద్దుబిడ్డ బండి సంజయ్ నిర్వహిస్తున్న ప్రజా సంగ్రామ యాత్రపై టిఆర్ఎస్ నాయకుల దాడి ప్రజాస్వా మ్యానికే కళంకమని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరావు, ప్రధాన కార్యదర్శి మంగళారపు లక్ష్మణ్ తదితరులు ధ్వజమెత్తారు. బండి సంజయ్ పాదయాత్ర నిర్వహిస్తుండగా టిఆర్ఎస్ నేతలు దాడిచేయడం పట్ల తీవ్రంగా ఖండించారు. మున్నూరుకాపుల రాజకీయ ఎదుగుదలను చూడలేకనే ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ విధంగా దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. ముందస్తు అనుమతితో పాదయాత్ర చేస్తుంటే రక్షణ కల్పించలేని అసమర్థ టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఒక్క క్షణం కూడా అధికారంలో ఉండే హక్కులేదని, సిఎంకెసిఆర్ వెంటనే నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇకముందు పార్టీల కతీతంగా మున్నూరుకాపులపై ఎవరూ దాడులకు పాల్పడినా ఆయా రాజకీయ పార్టీలను భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లింగిశెట్టి హనుమంతరావు, మణికొండ రమేష్, కొండూరు వినోద్‌కుమార్, కైలాష్ అరుణ్‌కుమార్, ప్యాట రవీందర్,జోన్నాడ శ్రీకాంత్, పిల్లి మాణిక్ ప్రభు, కొత్తపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరావు, ప్రధాన కార్యదర్శి మంగళారపు లక్ష్మణ్ తదితరులు

ప్రజాస్వామ్యానికి నిజమైన విలువలు ఇచ్చిన నేత వాజ్‌పేయి
బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా.ఎన్ గౌతమ్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త : ప్రజాస్వామ్యానికి నిజమైన విలువలు ఇచ్చిన నేత మాజీ ప్రధాని వాజ్‌పేయి అని బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా.ఎన్ గౌతమ్‌రావు అన్నారు. వాజ్‌పేయి 4వ వర్ధంతి సందర్భంగా మంగళవారం బిజెపి నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా గౌతమ్‌రావు మాట్లాడుతూ అధికారం కోసం ప్రజాప్రతినిధులను విచ్చలవిడిగా కొనుగోలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ఈరోజుల్లో కేవలం ఒకేఒకసీటు కోసం ఎవ్వరిని కూడా డబ్బుతో, అధికారంతో లొంగదీసుకోకుండా ప్రజాస్వామ్యానికి నిజమైన విలువను ఇచ్చిన నేతగా చరిత్రలో నిలిచారని కొనియాడారు. ఆదర్శవంతమైన రాజకీయాలు ఏవిధంగా ఉండాలో ప్రస్తుత రాజకీయ సమాజానికి తెలిపిన నాయకుడు అటల్‌బిహార్ వాజిపేయి అని, అటువంటి వ్యక్తిని నిరంతరం గుర్తించుకోవాలని గౌతమ్‌రావు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి క్రిష్ణగౌడ్, కోశాధికారి సూర్యప్రకాశ్ సింగ్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు వినోద్‌యాదవ్, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్, నాయకులు ప్రవీణ్‌కుమార్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

అభినవ పోతనగా గుర్తింపు పొందిన మహాపండితులు వానమామలై వరదాచార్యులు
- తెలంగాణ పోలీసు హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త

చిక్కడపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త: పోతన చరిత్రను రచించి అభినవ పోతనగా గుర్తింపు పొందిన మహాపండితులు వానమామలై వరదాచార్యులు అని తెలంగాణ పోలీసు హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త అన్నారు. మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో ప్రముఖ సాహితీవేత్త వానమామలై వరదాచార్యులు జయంతి సభ గానసభ అధ్యక్షులు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కొల్లేటి దామోదర్‌గుప్త మాట్లాడుతూ చిన్న వయస్సులోనే రచనలను ప్రారంభించి మొత్తం 60పైగా పుస్తకాలను రచించారన్నారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన మహాపండితులు, శ్రీ వైష్ణవవర్గానికి చెందిన వరదాచార్యులు రచయితగా, ఉపాధ్యాయులుగా, శాసనమండలి సభ్యులుగా విశేషంగా సేవలందించిన మహనీయుడు అని అన్నారు.

అభినవ పోతన, ఆంధ్ర ఉత్ప్రేక్ష చక్రవర్తి, మహాకవి శిరోమణి, అభినవ కాళిదాసుగా పేరు ప్రఖ్యాతలను సంపాదించారన్నారు. వరదాచార్యులు 1968లో పోతన చరిత్రము గ్రంథానికి ఎపి సాహిత్య అకాడమి నుంచి అవార్డు, 1971లో అకాడమి నుంచి విశిష్ట పురస్కారం, 1973లో కరీంనగర్ జిల్లా కోరుట్లలో భారతీ సాహిత్య సమితి వారిచే గండపెండేరం, స్వర్ణకంకణం, రత్నాభిషేకం పొందిన గొప్ప వ్యక్తి అని అన్నారు. 1976లో సంపూర్ణానంద సంస్కృత విశ్వవిద్యాలయం(వారణాసి) వారిచే డిలిట్ వాచస్పతి గౌరవ పట్టా పొందడం సాహిత్య చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిలిం సెన్సార్‌బోర్డు సభ్యుడు సిరిపురపు అప్పారావు, వైఎస్ఆర్. చారిటబుల్ ట్రస్ట్ అధినేత వైఎస్ఆర్. మూర్తి, బాలసాహిత్య పరిషత్ అధ్యక్షుడు చొక్కాపు వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న తెలంగాణ పోలీసు హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త

పుస్తక మహోత్సవం ప్రారంభం

సైఫాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త : స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మంగళవా రం ఎల్‌బి స్టేడియంలో ఏర్పాటు చేసిన పుస్తక మహోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడల శాఖల మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ సాహిత్య అకాడమి ఛైర్మన్ జులూరి గౌరీశంకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ పుస్తకాల ప్రదర్శనలలో జాతిపిత మహాత్మాగాంధీకి సంబందించిన ఆరు స్టాల్స్ ఉన్నాయని, వీటిలో ఒక వేయ్యి పుస్తకాల వరకు గాంధీపైనే రాసినవేనని చెప్పారు. గాంధీ చెప్పిన విధంగా స్వదేశీ వస్తువులనే వాడాలని, వాడితే మనమే సంపన్నులమవుతామన్నారు. చేనేత వస్త్రాలు, నూనెలు ఉపయోగించాలని, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గాంధీ చెప్పిన విదంగా దేశంలో అసనమానతలు పోవాలని, మహిళలు అభివృద్ధి చెందాలని చెప్పారు. గాంధీ, సుభాష్‌చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, అజాద్, భగత్‌సింగ్ వంటి ఎందరో మహానుభావులు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించారని, వారి త్యాగాలను మరువరాదన్నారు. వారి స్ఫూర్తితో మనం ముందుకు వెళ్ళాలని చెప్పారు. తెలంగాణ బుక్ ట్రస్ట్ కార్యదర్శి చంద్రమోహన్ మాట్లాడుతూ నేటి 7 రోజుల పాటు ఈ పుస్తక ప్రదర్శన కొనసాగుతుందని, 50 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఉచితంగా ప్రవేశాన్ని కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబెల్ ఫ్యామిలి కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 75 మంది విద్యార్థులు గాంధీ వేషధారణలో అలరించారు.

నివాళులు అర్పిస్తున్న మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్

కేసీఆర్, కేటీఆర్ భేషరతుగా క్షమాపణలు చెప్పాలి

జీడిమెట్ల, ఆగష్టు 16, ప్రభాతవార్త : బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రను టీఆర్ఎస్ పార్టీ అడుగడుగున అడ్డంకులు సృష్టిస్తోందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ మండిపడ్డాడు. మంగళవారం గాజులరామారంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజా సంగ్రామ యాత్రలో బిజేపి కార్యకర్తలను టీఆర్ఎస్ పార్టీ గూండాలు దాడి చేయడం సిగ్గుచేటన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజేపి తెలంగాణలో అధికారం సాధిస్తుందని, బిజేపి కార్యకర్తలపై దాడులు చేస్తున్న ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తిలేదన్నారు. బండి సంజయ్ దాడికి నైతిక భాద్యతవహిస్తూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ భేషరతుగా క్షమాపణలు చెప్పాలన్నారు. దాడికి పాల్పడిన టీఆర్ఎస్ గూండాలను పార్టీ నుంచి సస్పెండ్ చేసి పోలీసులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పోలీసులు ప్రజా సంగ్రామ యాత్రకు భద్రత కల్పించాలన్నారు.

టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలం

యాకుత్‌పుర, ఆగష్టు 16, ప్రభాతవార్త : రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలలోను విఫలమైందని మాజీ కార్పొరేటర్ పాశం సురేందర్, గోల్కొండ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎం.కుమార్‌లు అన్నారు. జనగాం జిల్లా ప్రజా సంగ్రామ యాత్ర నిర్వహిస్తున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్, బిజెపి కార్యకర్తలపై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం చార్మినార్ నియోజకవర్గం బిజెపి నాయకులు ఘాన్సీ బజార్ డివిజన్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పాశం సురేందర్, గోల్కొండ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎం.కుమార్‌లు మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్‌పై దాడి అమానుషమని తెలిపారు. బండిసంజయ్, బిజెపి కార్యకర్తలపై జరిగిన దాడిని చార్మినార్ బిజెపి నాయకులు తీవ్రంగా ఖండిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రేణుసోనీ, సీనియర్ బిజెపి నాయకులు పవన్‌మిశ్ర,ఉమేష్ సింగానియా,అనిల్ బజాజ్,ముకేష్ గుప్తా, వైభవ్ శర్మ,శ్రీ ధర్ యాదవ్, సునీల్, కిరణ్, మహదేవ్ యాదవ్‌లు పాల్గొన్నారు.

కెసిఆర్ దిష్టి బొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

ప్రజలందరూ బూస్టర్ డోస్‌ను వేయించుకోవాలి : కావ్యశ్రీరాములు

నార్సింగి, ఆగస్టు 16, ప్రభాతవార్త : ప్రజలందరూ బూస్టర్ డోస్ వేయించుకోవాలని మణికొండ మున్సిపల్ 15.వ,వార్డు కౌన్సిలర్ బుద్దోలు కావ్య శ్రీరాములు పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలో బూస్టర్ డోస్ కేంద్రంను ఆమె ప్రారంభించారు. అనంతరం కావ్య మాట్లాడుతూ కరోనా మహమ్మారి కాటు నుంచి మనలను మనం రక్షించుకునేందుకు బూస్టర్ డోస్ చాలా బాగా ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా 60.ఏళ్ల పైబడ్డ ప్రతీ ఒక్కరూ విధిగా బూస్టర్ డోస్ వేయించుకోవాలన్నారు. కరోనా కొత్త వేరియంట్లు ఎన్ని వచ్చినా మనకు ప్రాణహాని జరుగకుండా ఉండేందుకు బూస్టర్ డోస్ చాలా బాగా పని చేస్తుందని, వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా బూస్టర్ డోస్‌లను వేస్తుందని, ఈ అవకాశంను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ కావ్య శ్రీరాములు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి, కౌన్సిలర్ వసంత్ చౌహాన్, నాయకులు రాజేందర్‌గౌడ్, బషీర్, విష్ణువర్ధన్‌రెడ్డి, రాఘవేందర్, ఏర్పుల కుమార్, శ్రీకాంత్, దిలీప్, కిరణ్, లక్ష్మయ్య, లక్ష్మణ్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

నార్సింగి, ఆగస్టు 16 ప్రభాతవార్త : విద్యుత్ లైన్ల మధ్య మరమ్మత్తుల కారణంగా నేడు 33/11.కేవీ కిస్మత్‌పూర్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10.గంటల నుంచి మధ్యాహ్ననం 2.గంటల వరకు, మూడు గంటల నుంచి సాయంత్రం ఐదున్నర గంటల వరకు కరెంటు సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఎఇ శ్రీనివాస్ తెలిపారు. విద్యాపీఠం పీఢర్ పరిధిలోని శ్రీనివాస ఎన్‌క్లేవ్, ధాత్రి లేఔట్, భవాని కాలనీ, ఆనందనగర్, కృష్ణానగర్, బృందావన్‌కాలనీ, బండ్లగూడ పాత గ్రామం, పంచాయతీ కార్యాలయం, ఎస్ఎంఆర్ అపార్ట్‌మెంట్స్, వైష్ణవి అపార్ట్‌మెంట్స్, ఆవెద్ అవెన్యూ, సిరిమల్లే విహార్, గ్లెండెల్ స్కూల్, పిఅండ్‌టీ కాలనీ ప్రాంతాలలో కరెంటు సరఫరాను నిలిపివేస్తున్నామని, వినియోగదారులంతా సహకరించాలని ఏఈ తెలిపారు.

నిజాంపేట్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపాలిటీ పరిధిలో బుధవారం విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా కేటీఆర్ కాలనీ, కొలన్ నారాయణరెడ్డి కాలనీ, కెఎన్ఆర్ పార్కు, శ్రీనివాస కాలనీ, వెంకటసాయి హోమ్స్, జున్నురామ్ ఫేజ్ 3, ప్రశాంత్‌హిల్స్, వజ్ర నిర్మాణ్ అపార్ట్‌మెంట్, పుష్పక్ ప్రెమిసెస్ తదితర ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. కావున ప్రజలు సహకరించాలని ఏఈ కోరారు.

పేద విద్యార్థులను ఆదుకోవలి

కార్యక్రమంలో పాల్గొన్న పుస్తె శ్రీకాంత్

చార్మినార్, ఆగష్టు 16, ప్రభాతవార్త : పేద విద్యార్థులను ఆదుకోవలసిన భాద్యత మనందరిపై ఉందని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం

ఉప్పల్ చౌరస్తాలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్న సిపి మహేష్‌భగవత్, తహసీల్దార్ గౌతమ్‌కుమార్ తదితరులు

మూసారాంబాగ్ చౌరస్తాలో సామూహిక జాతీయ గీతాలాపన చేస్తున్న వేలాది విద్యార్థులతోపాటు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఇతర పోలీసు సిబ్బంది, ప్రజలు

గీతాలాపనలో జడ్జి సురేష్, అదనపు కమీషనర్ సుధీర్‌బాబు, డిసిపి రక్షితమూర్తి

గీతాలాపనలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి తదితరులు

సామూహిక జాతీయ గీతాలాపన చేస్తున్న ఎమ్మెల్సీ యెగ్గే మల్లేషం, ఎమ్మార్వో శ్రీనివాస్‌రెడ్డి, జలపల్లి చైర్మన్ అబ్దుల్లా సాది తదితరులు

సామూహిక గీతాలాపన చేస్తున్న లక్ష్మీప్రసన్న తదితరులు

ఉప్పల్ చౌరస్తాలో జరిగిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్న వేలాది మంది విద్యార్థులు, నాయకులు, ప్రజలు

సామూహిక జాతీయ గీతాలాపన చేస్తున్న ఎల్‌బినగర్ డిసిసి సంప్రీత్‌సింగ్, మేయర్ దుర్గ, డిప్యూటీ మేయర్ విక్రంరెడ్డి తదితరులు

కనులపండువగా సామూహిక జాతీయ గీతాలాపన

సరూర్‌నగర్, ఉప్పల్, మలక్‌పేట, హయత్‌నగర్, సైదాబాద్, వనస్థలిపురం, నేరెడ్‌మెట్, ఆగస్టు 16 ప్రభాతవార్త: స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా జరిపిన మీర్‌పేట్ చౌరస్తాలో నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్ మద్ది మహేందర్‌రెడ్డి పర్యవేక్షణలో స్థానిక చౌరస్తాలో ఏర్పాటు చేసిన వేదికపై లార్డ్స్, సిల్వర్ డ్రాప్స్, టిఆర్‌ఆర్ తదితర పాఠశాలల విద్యార్థులతో పాటు మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్ మద్ది మహేందర్‌రెడ్డి కుమార్తె మద్ది యాంక్షరెడ్డి ప్రదర్శించిన దేశభక్తి పాటలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. అనంతరం 11.30గంటలకు సుమారు 5వేల మందితో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బినగర్ డిసిపి సంప్రీత్ సింగ్, వనస్థలిపురం ఎసిపి పురుషోత్తంరెడ్డి, మీర్‌పేట్ కమీషనర్ చిట్టి నాగేశ్వర్‌రావు, మేయర్ ముదావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, టిఆర్ఎస్, బిజెపి ఫ్లోర్ లీడర్లు అర్కల భూపాల్‌రెడ్డి, కీసర గోవర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్లు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు, అభివాదం చేస్తూ జాతీయ గీతాన్ని ఆలపించారు.

బడంగ్‌పేట్‌లో... బడంగ్‌పేట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ పాత గ్రామపంచాయతీ కూడలిలో ఏర్పాటు చేసిన జాతీయ గీతాలాపన కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు దేశభక్తి సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి పెద్దబావి ఆనంద్‌రెడ్డి, కార్పొరేటర్లు సూర్లగంటి అర్జున్, పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, గౌర రమాదేవి శ్రీనివాస్, లిక్కి మమతా కృష్ణారెడ్డి, డిఇఇ అశోక్‌రెడ్డి, బడంగ్‌పేట్ టిఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో.... బాలాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎయిర్‌పోర్టు రోడ్డులోని ప్రీమియర్ ఫంక్షన్ హాల్‌లో ఇన్స్‌పెక్టర్ బొడ్డుపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యెగ్గే మల్లేషం, బాలాపూర్ ఎమ్మార్వో శ్రీనివాస్‌రెడ్డి, జల్‌పల్లి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా సాది, వైస్ చైర్మన్ ఫర్హానా నాజ్, పలువురు కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, పలు పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉప్పల్ పరిధిలో... భారత స్వాతంత్ర్యవజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ఉప్పల్ చౌరస్తాలో మంగళవారం సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. జిహెచ్ఎంసి, రాచకొండ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి రాచకొండ సిపి మహేష్‌భగవత్, ఎసిపి నరేష్‌రెడ్డి, సిఐ గోవిందర్‌రెడ్డి, జోనల్ కమిషనర్ పంకజ, డిసి అరుణకుమారి, మున్సిపల్ ఇంజనీర్ ఎల్.నాగేందర్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కార్పొరేటర్లు బన్నాల గీత, బండారు శ్రీవాణి, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ నాగేశ్వర్‌రావు, టిఆర్ఎస్ నేతలు మేకల హన్మంతరెడ్డి, వివిధ శాఖల అధికారులు, పార్టీల నేతలు పాల్గొన్నారు. అనంతరం సిపి మహేష్‌భగవత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమానికి విశేషస్పందన లభించిందన్నారు. రాచకొండ పరిధిలోని ఉద్యోగులు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

బిఎన్‌రెడ్డి, వనస్థలిపురం డివిజన్లలో... వజ్రోత్సవాల్లో భాగంగా సామూహిక గీతాలాపన చేయాలని సిఎం కెసిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు బిఎన్‌రెడ్డి నగర్ చౌరస్తాలో టిఆర్ఎస్‌వి నాయకులు సాయికుమార్, సూర్యవంశి ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న పాల్గొని వంద సమర్పణ చేసి గీతాలాపన చేశారు. వనస్థలిపురం డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, నాయకులు కుంట్లూరు వెంకటేష్‌గౌడ్, వనస్థలిపురం సిఐ సత్యనారాయణ, క్రైం ఇన్‌స్పెక్టర్ నరేందర్‌గౌడ్, మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొని గీతాలాపన చేశారు. అదేవిధంగా వనస్థలిపురం పనామా చౌరస్తాలో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డితోపాటు సిఐ సత్యనారాయణ, పోలీసులు పాల్గొని గీతాలాపన చేశారు. వనస్థలిపురం షాపింగ్ కాంప్లెక్స్ వద్ద డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు చింతల రవికుమార్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి గీతాలాపన చేసి వందనం సమర్పించారు.

హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేటలో... హయత్‌నగర్ తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సామూహిక జాతీయగీతాలాపన కార్యక్రమానికి ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డితోపాటు హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. కార్యక్రమంలో వేలాదిగా విద్యార్థులు, ఆయా పార్టీల నాయకులు, సామాజిక కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని జాతీయ గీతాలాపన చేశారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధి కుంట్లూర్‌చౌరస్తాలో చైర్‌పర్సన్ చెవుల స్వప్న, కౌన్సిలర్ హరిశంకర్, జోర్కగీత, కమిషనర్ రామాంజులరెడ్డి, కౌన్సిలర్లు చల్లూరి మురళీధర్‌రెడ్డి, పసుల రాజేందర్, దండెం కృష్ణారెడ్డిలు జాతీయ గీతాలాపనలో పాల్గొన్నారు.

మలక్‌పేట పరిధిలో... పోలీసు శాఖ ఆధ్వర్యంలో మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాస్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జ్యోత్స్న పర్యవేక్షణలో ఐడియల్ కాలేజ్ పర్ ఉమెన్స్ డైరెక్టర్ మదుసూదన్‌తోపాటు వివిధ కళాశాలల విద్యార్థులు, నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని మూసారాంబాగ్ చౌరస్తాలో జాతీయ గీతాలాపన చేశారు. మాజీ కార్పొరేటర్ సామ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వందనం సమర్పించి గీతాలాపన చేశారు. ఓల్డ్ మలక్‌పేట పోచమ్మ దేవాలయంవద్ద డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో చౌకి రవికుమార్, పిటి శంకర్‌ముదిరాజ్, రాధిక, రేణుక, చౌకి విజయ్ కుమార్, రామకృష్ణ తదితరులతో కలిసి సామూహిక గీతాలాపన చేశారు.

నేరెడ్‌మెట్ చౌరస్తాలో... నేరెడ్‌మెట్ చౌరస్తాలో నిర్వహించిన సామూహిక గీతాలాపన కార్యక్రమంలో మేడ్చెల్ మల్కాజిగిరి జల్లా జడ్జి సురేష్, మెజిస్ట్రేట్ పూజ, రాచకొండ అదనపు పోలిస్‌కమీషనర్ సుధీర్‌బాబు, మల్కాజిగిరి డీసిపి రక్షితమూర్తితోపాటు వందలాది మంది ప్రజలు పాల్గొని సామూహిక వందన సమర్పణ చేసి జాతీయ గీతాలాపన చేసి కార్యక్రమం విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్తపల్లి మీనాఉపేందర్‌రెడ్డి, నేరెడ్‌మెట్ సీఐ నరసింహ్మస్వామి, ట్రాఫిక్ సీఐ సుధీర్‌క్రిష్ణ, డిఐ పాండురంగారెడ్డి, పోలీసు అధికారులు, విద్యార్థులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

తుర్కయాంజాల్‌లో... భాగంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో అంబెడ్కర్ చౌరస్తాలో సామూహిక జాతీయగీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు 21వ వార్డు కౌన్సిలర్ కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్ ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, కడారి శ్రీలత అనిల్‌కుమార్, మున్సిపాలిటీ సిబ్బంది అధికారులు, కాలనీ వాసులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సర్వేయర్ గణేష్ సేవలకు గుర్తింపు

స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్టు 15, 2022 సందర్భంగా 2021-22 సంవత్సరానికిగాను ప్రతిభావంతమైన సేవలద్వారా విశిష్ట కృషిని గుర్తించి రాజేంద్రనగర్ మండలం గండిపేట సర్వేయర్ పి.గణేష్‌కు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితాఇంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందజేస్తున్న దృశ్యం.

తుర్కయంజాల్ మున్సిపాలిటీలో బస్తీ దవాఖాన ప్రారంభం : ఎమ్మెల్యే

బస్తి దవాఖానాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, చైర్ పర్సన్ అనురాధ

తుర్కయాంజాల్, ఆగస్టు 16 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ ఇందిరమ్మ కాలనీలో బస్తీ దవాఖాన కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్తీ దవఖానను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధరాంరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి హరితధన్‌రాజ్‌గౌడ్‌లు ముఖ్యఅతిథిలుగా హాజరై కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర సిఎం కేసీఆర్ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిత, డిప్యూటీ డిఎంహెచ్ఓ నాగజ్యోతి, వైద్యులు వెంకట్‌రెడ్డి, నరసింహ, కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీవారి కళ్యాణోత్సవం

ఉత్సవాల్లో పాల్గొన్న ఆలయకమిటీ ప్రతినిధులు

తార్నాక, ఆగస్టు 16 ప్రభాతవార్త: తిరుమలనగర్‌లోని అన్నమాచార్య సహిత, శ్రీదేవి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 6వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం ఘనంగా శ్రీవారి కళ్యాణోత్సవం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి కళ్యాణ వేడులను తిలకించారు. ఈ సందర్భగా ఉదయం నిత్య విధులు, నిత్య హవనాదు, పూర్ణాహూతితో పాటు సాయంత్రం అన్నమయ్య కీర్తనలు, భక్తి సంగీతంవంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డొక్కా వెంకటనాగగాయత్రిదేవి, ఎల్.సుధాకరరావు, ఎన్‌వి.ప్రసాద్, అధ్యక్షులు కోల ఆంజనేయులు, గౌరవాధ్యక్షులు పిల్లి రామేశ్వరరావు, ఉపాధ్యక్షులు కె.వినోద్‌కుమార్ వర్మ, కార్యదర్శి వి.హనుమంతరావు, ఆలయ అర్చకులు టి. మురళీతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి : మల్కాజిగిరి ఎసిపి నరేష్‌రెడ్డి

గణేష్ మండప నిర్వహకుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎసిపి నరేష్‌రెడ్డి

ఉప్పల్, ఆగస్టు 16 ప్రభాతవార్త : వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని మల్కాజిగిరి ఎసిపి పింగిళి నరేష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం రాత్రి ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకుల మహేందర్, ఉత్సవ సమితి అధ్యక్షుడు బాషపల్లి నిరంజన్‌చారి ఆధ్వర్యంలో వినాయక మండప నిర్వహకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎసిపి పింగిళి నరేష్‌రెడ్డితోపాటు, సిఐ ఆర్.గోవిందర్‌రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, టిడిపి నేత కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్, వైసిపి నేత కె.ప్రదీప్ రెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, మాజీ కార్పొరేటర్ గంధం నాగేశ్వర్ రావు, గొల్లూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎసిపి నరేష్‌రెడ్డి మాట్లాడుతూ కరోనా నిబంధనలు పాటిస్తూ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి నేతలు వివిధ కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు, నేతలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

జాబ్ ఆఫర్ లెటర్స్, సర్టిఫికేట్లను అందజేస్తున్న ఆనంద్, రవీందర్

మలక్‌పేట, ఆగస్టు 16 ప్రభాతవార్త : విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. దిల్‌సుక్‌నగర్‌లోని విన్‌సోల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై శిక్షణ పొందిన విద్యార్థులకు అర్హత పత్రాలు, సర్టిఫికేట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలనార్నారు. ఈ కార్యక్రమంలో విన్‌సోల్ సంస్థ చైర్మన్ జి.రవీందర్, డాక్టర్ రమేష్ కుమార్, ఫణికుమార్, మహేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

యువత రక్తదానం చేయాలి : డిఇఓ రాధాకృష్ణ

మలక్‌పేట, ఆగస్టు 16 ప్రభాతవార్త : యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని సైదాబాద్ మండల డిఇఓ రాధాకృష్ణ పేర్కొన్నారు. సలీంనగర్ సెయింట్ డామ్నిక్స్ పాఠశాలలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రక్తదానం చేయడంవల్ల ఎంతో మంది ప్రాణాలను రక్షించవచ్చన్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పి.అంకితరెడ్డి, ప్రిన్సిపల్ పి.ఎస్.రెడ్డి, దిరేన్, ఖమ్రుద్దీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్, ఆగస్టు 16 ప్రభాతవార్త : ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ మధురంజన్ తెలిపారు. చిలుకానగర్ ఫీడర్ పరిధిలోని గణేష్‌నగర్, శ్రీనివాసా హైట్స్, సెవెన్ హిల్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, అదే విధంగా పెర్రో కాస్ట్ ఫీడర్ పరిధిలోని ఐడిఏ, ఇఎస్ఐ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలు

హయత్‌నగర్, ఆగస్టు 16 ప్రభాతవార్తః స్వతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దఅంబర్‌పేటకు చెందిన గంట మధుసూదన్‌రెడ్డి, సూర్యలత దంపతులు తనతండ్రి జ్ఞాపకార్థం జడ్పీహెచ్ఎస్‌లో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు రెండు వేలచొప్పున నగదు పురస్కారాన్ని అందించారు. దీంతో పాటు పాఠశాలలోని 450 మంది విద్యార్థులకు ఐడీ కార్డులను అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద, మధ్యతరగతి విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలలో సదుపాయాల కల్పనకు సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గంటఅనుపమలక్ష్మారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి ఆర్థిక సహాయం

నేరెడ్‌మెట్ ఆగస్టు 16 ప్రభాతవార్త: వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయినగర్‌లో కొంత కాలంగా ఆనారోగ్య సమస్యతో బాధపడుతున్న కాలనీ మాజీ అధ్యక్షులు, సలహాదారులు జమ్ము రాజమల్లేష్‌కు శ్రీ సాయినగర్ కాలనీ సంక్షేమ సంఘం తరపున రూ. 20వేలను అందించారు. అనంతరం కాలనీ సలహాదారులు రంపె చంద్రమౌళి మాట్లాడుతూ శ్రీ సాయినగర్ సంక్షేమ సంఘం ఏర్పడిన తరువాత ఆయన అధ్యక్షులుగా ఉండి కాలనీకి ఎంతో సేవ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సలహాదారులు ఇస్తారి, జగదీష్‌చారి, అధ్యక్షులు వెంకన్నగౌడ్, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, కోశాధికారి తాటి సుభాష్ గుప్తా, ఉపాధ్యక్షులు గ్యారల రమేష్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో సీనియర్ సిటిజన్లకు ఘన సత్కారం

ఉప్పల్, ఆగస్టు 16 ప్రభాతవార్త : అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా గోల్డెన్ బర్డ్స్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో మంగళవారం పలువురు సీనియర్ సిటిజన్లను సత్కరించారు. గోల్డెన్ బర్డ్స్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శామీర్‌పేట యాదిరెడ్డి, సలహాదారులు మేకల వెంకట్‌రెడ్డి, జెట్టా సుధాకర్, కార్యదర్శి ఎన్.వెంకటేష్‌గౌడ్, పలువురు కమిటి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అజాదికా అమృత్ మహోత్సవాల సందర్భంగా 75 సంవత్సరాలు పూర్తయిన సీనియర్ సిటిజన్స్‌ను సత్కరించినట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా వజ్రోత్సవాలు నిర్వహించుకుంటున్న సందర్భంగా సీనియర్ సిటిజన్లను సత్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ఉంటాం : పావనిరెడ్డి

ఆటో డ్రైవర్లకు దుస్తులు పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్ పావనిరెడ్డి

కుషాయిగూడ, ఆగస్టు 16 ప్రభాతవార్త : నిరుపేదల బాధలుతీర్చడంలో ఉన్న తృప్తి మరి ఎక్కడ లభించదని మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. కాప్రాసర్కిల్ పరిధిలోని డాక్టర్ ఎస్‌రావునగర్ డివిజన్ రాధిక చౌరస్తా పంచవటి ఆటో స్టాండ్ లో 200 మంది ఆటో డ్రైవర్లకు యూనిఫామ్స్ ఆమె ఉచితంగా పంపిణీ చేశారు. పేదల కష్టాలు తీర్చడంలో ఎంతో ఆనందం ఉంటుందన్నారు. స్తోమత అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్న తోటి వారిని ఆదుకునే ప్రయత్నం చేసి మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏనుగు సీతారాం రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, రేగళ్ల సతీష్ రెడ్డి, బాజీభాష, మంజుల, సురేందర్‌రావు, యాకయ్య, కోటేశ్వరరావు, టింకు,రాజేశ్వర్‌రెడ్డి, సురేందర్‌చారి, గిరి, నరసింహ, హరినాథ్‌రెడ్డి, జాఫర్, మొగులయ్య. మోయిన్, భాష యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి వర్ధంతి

వాజ్‌పేయికి నివాళులర్పిస్తున్న కౌన్సిలర్ శ్రీలత, పురుషోత్తం తదితరులు

తుర్కయాంజాల్, సరూర్‌నగర్, ఆగస్టు 16 ప్రభాతవార్త : మాజీప్రధాని భారత రత్న అటల్ బిహారి వాజ్ పాయ్ 3వ వర్ధంతి సందర్భంగా తుర్కయంజాల్‌లో బిజెపి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాజ్ పాయ్ దేశ రాజకీయాల్లోనే పెద్ద మార్పు తెచ్చిన నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొంద్రు పురుషోత్తం, నోముల కార్తీక్ గౌడ్, పలుస శ్రవణ్ కుమార్‌గౌడ్, బచ్చిగళ్ల రమేష్, కౌన్సిలర్ కడారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

నాదర్‌గుల్‌లో... బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి పార్టీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నిమ్మల శ్రీకాంత్‌గౌడ్, తోట ప్రతాప్‌రెడ్డి, పోరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, నిమ్మల రవికాంత్‌గౌడ్, గూడూరు చంద్రశేఖర్‌రెడ్డి, అంకంగారి రవిగౌడ్, బుర్ర కొండల్‌గౌడ్, పేరమోని నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సమీక్ష

అధికారులు, పార్టీ నేతలతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బేతి తదితరులు

ఉప్పల్, ఆగస్టు 16 ప్రభాతవార్త : మేడ్చల్, మల్కాజిగిరి సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం ప్రారంభోత్సవం సందర్భంగా సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో జరిగే బహిరంగసభకు ఉప్పల్ నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున పార్టీ నేతలు, కార్యకర్తలు తరలిరావాలని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు మంగళవారం డిసి అరుణకుమారి, పలువురు డివిజన్ అధ్యక్షులు, పార్టీ నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బేతి మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవం సందర్భంగా సిఎం కెసిఆర్ హాజరవుతున్నారని, ఈ సందర్భంగా భారీ బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, ధన్‌పాల్‌రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్, సాయిజెన్ శేఖర్, డివిజన్ అధ్యక్షులు వేముల సంతోష్‌రెడ్డి, డా.బి.వి.చారి, ఎం.డి.ముస్తాక్, పల్లె నర్సింగ్‌రావు, మహేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, గిరిబాబు, కిరణ్‌కుమార్‌రెడ్డి, ముత్యంరెడ్డి, సూరం శంకర్, జెసిబి రాజు, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బచ్‌పన్ స్కూల్‌లో ఘనంగా స్వతంత్ర్య వేడుకలు